క్లుప్తంగా

యూరియా కోసం ఆందోళన

విస్సన్నపేట: రైతులకు యూరియా కాంప్లెక్స్ ఎరువులు అందించలేని స్థితిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయని సీపీఎం మండల కార్యదర్శి వి. నాగరాజు విమర్శించారు. యూరియా కాంప్లెక్స్ ఎరువుల కోసం స్థానిక వ్యవసాయ కార్యాలయం ఎదుట సీపీఎం, రైతు సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. యూరియాను అందుబాటులో ఉంచాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. రైతు సంఘం నాయకుడు పులిబల్ల ఏడుకొండలు, సీపీఎం నాయకులు జి. రామకృష్ణ, ధనలక్ష్మి, శ్రీనివాస రావు, చిట్టిబాబు పాల్గొన్నారు.

వేతన చట్టం అమలు చేయాలి

మైలవరం: అన్ని రంగాల్లోని కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సీహెచ్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సీఐటీయూ మైలవరం మండల మహాసభ మంగళవారం జరిగింది. ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని కోరారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

మైలవరం: అక్రమంగా రవాణా చేస్తున్న 5.4 టన్నులు (108 బస్తాలు) పీడీఎస్ బియ్యం స్వాధీనం చేసున్నారు. ఎస్ఐ సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. తిరువూరు మండలం రోలుపడి గ్రామానికి చెందిన పానెమ్ రమేష్ వాహనంలో పెద్దిరెడ్డి రామచంద్రరావు, చిట్యాల రామ కనకాచారిలు ఆగిరిపల్లి నుంచి తిరువూరుకు పీడీఎస్ బియాన్ని మంగళవారం తెల్లవారు జామున తరలిస్తుండగా మైలవరం మండలం గణపవరం గ్రామంలో స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురిపై కేసు నమోదు చేశారు.

అన్నసమారాధనలు

చాత్రాయి: గణపతి నవరాత్రుల సందర్భంగా మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో అన్నదానాలు ముమ్మరంగా నిర్వహించారు. చాత్రాయి సెంటర్‌లో రెండు వేల మంది, ఆరుగొలను పేటలో 1500 మంది, మర్లపాలెంలో 1600 మందికి అన్నదానం చేశారు.

మైలవరంలో మహిళల ర్యాలీ

మైలవరం: స్త్రీశక్తి మహిళల ఆత్మ గౌరవానికి ప్రతీక అని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. మైలవరంలో స్త్రీశక్తి పై కృతజ్ఞతా ర్యాలీని మంగళవారం మహిళలు నిర్వహించారు. మైలవరం బస్‌స్టాండ్ సెంటర్ నుంచి స్థానిక పంచాయతీ కార్యాలయం కూడలి వరకు నిర్వహించారు. స్త్రీ శక్తి పథకం ఎటువంటి తారతమ్యాలు లేకుండా రాష్ట్రంలోని ప్రతి మహిళను లబ్ధిదారుగా మార్చిందన్నారు. కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణం కోరుతూ ధర్నా

తిరువూరు: తిరువూరు పట్టణంలోని పలు రహదారులు అధ్వానంగా ఉన్నందున వెంటనే రోడ్లు నిర్మించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం రాజుపేట బస్టాండు రోడ్డులో ధర్నా నిర్వహించారు. సీపీఐ పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్, నాయకులు పాల్గొన్నారు.

ఎరువుల షాపుల్లో తనిఖీలు

చాత్రాయి: మండలంలోని చనుబండ గ్రామంలో ఎరువుల షాపులను మంగళవారం విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల అమ్మకాల్లో 33 టన్నుల వ్యత్యాసం ఉండడంతో 6ఏ సెక్షన్ కింద కేసులు నమోదు చేసినట్లు రీజినల్ విజిలెన్స్ అధికారి పి.మహేష్ తెలిపారు. ఈ తనిఖీల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి రంజిత్ కుమార్, విజిలెన్స్ ఏవో జి.వీరయ్య, వ్యవసాయ అధికారి బి.శివ శంకర్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కి నివాళి

చాత్రాయి: కొత్తగూడెం మాజీ సర్పంచ్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు చల్లగుళ్ల జగన్మోహనరావు (రాజా) (60) సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, వైఎస్సార్ సీపీ నాయకులు దేశిరెడ్డి రాఘవ రెడ్డి, పుచ్చకాయల సుబ్బారెడ్డి తదితరులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి నివాళులర్పించారు.

4న మారెమ్మ దేవస్థానంలో వేలం

విస్సన్నపేట: మండలంలోని పుట్రేల గ్రామంలో ఉన్న మారెమ్మ అమ్మవారి దేవస్థానంలో పాల పొంగళ్లకు గ్యాస్ పొయ్యిల అద్దె హక్కునకు ఈ నెల 4వ తేదీన బహిరంగ వేలం కం టెండర్ నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ విడిడి ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేవదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో వేలం నిర్వహిస్తామన్నారు. ఆసక్తిగల వారు వేలంలో పాల్గొనాలని చెప్పారు. ఇతర వివరాలకు ఆలయ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

ఎరువుల డీలర్లతో సమావేశం

విస్సన్నపేట: రైతులకు అవసరమైన ఎరువులను మాత్రమే ఇవ్వాలని, ఇతర పురుగు మందులు, గ్రోత్ హార్మోన్స్‌తో లింక్ పెట్టి అమ్మరాదని ఇన్‌చార్జీ వ్యవసాయ శాఖాధికారి డి. శ్రీనివాసరావు అన్నారు. స్థానిక రైతు సేవా కేంద్రం వద్ద మండలంలోని లైసెన్స్ కలిగిన వ్యవసాయ పరపతి సంఘాలు, ఎరువుల డీలర్లకు ఎరువుల అమ్మకాలు నిర్దేశితాలపై అవగాహన సమావేశం మంగళవారం నిర్వహించి పలు సూచనలు చేశారు.

ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్‌లో నివాళులర్పిస్తున్న జోగి రమేష్, నాయకులు



ఎరుకోపాడులో వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించిన స్వామిదాసు



రెడ్డిగూడెంలో నివాళులర్పిస్తున్న నాయకులు



పేదల గుండె చప్పుడు వైఎస్సార్

- ఘనంగా వైఎస్సార్ వర్ధంతి
- విగ్రహాలు, చిత్రపటాలకు నివాళులు

తిరువూరు/మైలవరం/నూజివీడు: పేదల సంక్షేమానికి ఎన్నో పథకాలు అమలు చేసి వారి హృదయాల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోయారని పలువురు వక్తలు పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమం తిరువూరు, మైలవరం, నూజివీడు నియోజకవర్గాల్లో మంగళవారం నిర్వహించారు. ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన పేదలకు, రాష్ట్రానికి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తిరువూరు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ తిరువూరు నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లగట్ల స్వామిదాసు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వామిదాసు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, 104, 108 వంటి పథకాలను అమలు చేసిన వైఎస్ రాజశేఖరరెడ్డిని మరువలేమన్నారు. తిరువూరు కోకిలంపాడు రోడ్డు, బైపాస్‌రోడ్డు, బోయకాలనీ, జైబావి సెంటర్లలోని వైఎస్ విగ్రహాలకు స్వామిదాసు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు చలమాల సత్యనారాయణ, తాళ్లూరి నవీన్‌కుమార్, లీగల్ సెల్ కన్వీనర్ రేగళ్ల మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు యరమల రామచంద్రారెడ్డి, మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు పి. సుధారాణి, మాజీ జెడ్పీచైర్‌పర్సన్ నల్లగట్ల సుధారాణి, నగర పంచాయతీ కౌన్సిలర్లు మోదుగు ప్రసాద్, పరసా శ్రీనివాసరావు, తంగిరాల వెంకటరెడ్డి, గుంటూరు మస్తాన్, ఏరువ ప్రకాష్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు. తిరువూరు మండలంలో జరిగిన కార్యక్రమాల్లో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొని వైఎస్‌కు నివాళులర్పించారు.

మరువలేని మహానేత వైఎస్సార్..

మైలవరం: సేవలతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మరువలేని మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్ సీపీ మైలవరం నియోజకవర్గ ఇన్‌చార్జి జోగి రమేష్ అన్నారు. స్థానిక ఎల్‌హెచ్ కాంప్లెక్స్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి, మూడు బొమ్మల సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర జాయింట్ సెక్రటరీ అప్పిడి కిరణ్‌కుమార్‌రెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పామర్తి శ్రీనివాసరావు, అప్పిడి సత్యనారాయణరెడ్డి, వివిధ విభాగాల నాయకులు జి. వెంకట్రావు, పాలా నారాయణరెడ్డి, చామల సీతారెడ్డి, నంద కిశోర్ రెడ్డి, గరికపాటి శ్రీదేవి, ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్నరాణి, వేములకొండ తిరుపతి రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెరగని చిరునవ్వుకు చిరునామా..

భవానీపురం(విజయవాడపశ్చిమ): చెరగని చిరునవ్వుకు చిరునామా అయిన డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి నిత్య స్మరణీయుడని వైఎస్సార్ సీపీ మైలవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ జోగి రమేష్ అన్నారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి గ్రామంలో వైఎస్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో అన్నం వడ్డించారు. జోగి రమేష్ మాట్లాడుతూ శత్రువును సైతం క్షమించే గుణం, కపటం లేని దార్శనికత, మోసం లేని రాజకీయం వెరసి డాక్టర్ రాజశేఖరరెడ్డి అని అన్నారు. జలయజ్ఞంతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే కాకుండా పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి అనేక పథకాలను అమలు చేశారని కొనియాడారు. గొల్లపూడి గ్రామ నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల సారథి..

విస్సన్నపేట: స్థానిక ఎ.కొండూరు రోడ్డులోని వైఎస్సార్ విగ్రహం వద్ద నాయకులు నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఓలేటి దుర్గారావు, జెడ్పీటీసీ భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, సర్పంచ్ సాధుపాటి నాగమల్లేశ్వరి, ఉప సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు నెక్కళపు కుటుంబరావు, వైస్ ఎంపీపీ రెడ్డి శ్రీనివాస రావు, కేడీసీసీబీ మాజీ డైరెక్టర్ భూక్యా రాణి, నాయకులు సిరసాని ప్రకాష్, జి మల్లయ్య, పల్లెపాం లక్ష్మయ్య, ముంగా జయరాజు, శేషగిరి, నాంచారయ్య, కో ఆప్షన్ సభ్యుడు జాఫర్‌బాబా, దస్తగిరి, గొర్రె లాజరస్, కార్యకర్తలు పాల్గొన్నారు.మండలంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాల వద్ద ఆయా గ్రామాల వైఎస్సార్ సీపీ నాయకులు నివాళులర్పించారు. విస్సన్నపేటలో ఒక మహిళ వైఎస్సార్ విగ్రహం వద్ద పూజ చేసి పూలమాల వేసి నివాళులర్పించి పరమాన్నం, కొత్త వస్త్రాలు పెట్టి కొబ్బరికాయ కొట్టి ఆయనపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది.



నూజివీడులో స్వీట్లు పంచుతున్న ప్రతాప్ అప్పారావు



గొల్లపూడిలో భోజనం వడ్డిస్తున్న జోగి రమేష్

- **తిరువూరు:** గంపలగూడెం మండలం తోటమూలలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కావూరి వినయ్‌కుమార్, పార్టీ నాయకులు వైఎస్ విగ్రహానికి నివాళులర్పించారు. గంపలగూడెం రాంమోహన్ థియేటర్ వద్ద, అర్లపాడు, గుళ్లపూడి, ఊటుకూరు, కనుమూరు, పెనుగొలను, కొణిజెర్ల, నెమలి, గాదెవారిగూడెం, కొత్తపల్లి గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి.
- **ముసునూరు:** ముసునూరు, రమణక్కపేట, వలసపల్లి, గోపవరం, కాట్రేనిపాడు, చెక్కపల్లి, లోపూడి, వేల్పుచర్ల గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీపీ కొండా దుర్గాభవాని, జెడ్పీటీసీ డాక్టర్ వరికూటి ప్రతాప్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మూల్పూరి నాగవల్లేశ్వరరావు, యూత్ అధ్యక్షుడు గూండ్రు రంగారావు ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీలు రాజానాయన, గంగాధర్, పి.స్వరూపరాణి, సర్పంచ్‌లు కంచర్ల వాణి, పిల్లి సత్యనారాయణ, పేరం కృష్ణ, ఎస్.సత్యనారాయణ, దేవినేని సుబ్రహ్మణ్యం, నామముల లక్ష్మయ్య, పార్టీ అనుబంధ విభాగాల ప్రతినిధులు, గ్రామ పార్టీల అధ్యక్షులు పాల్గొన్నారు.

ఆగిరిపల్లి: స్థానిక బస్టాండ్ ఆవరణలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బెజవాడ రాంబాబు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లగాని నరసింహారావు, జెడ్పీటీసీ పిన్నిబోయిన వీరబాబు మాట్లాడారు. అనంతరం కనసానపల్లి నెక్కలం గొల్లగూడెంలో వైఎస్సార్ సీపీ నాయకుల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

పేదల గుండెల్లో కొలువైన నేత

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం, కొండపల్లిలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాల్లో మాజీ మంత్రి జోగి రమేష్ పాల్గొని వైఎస్సార్ విగ్రహాలు, చిత్రపటాలకు నివాళులర్పించి ఆయన మాట్లాడారు. శ్రామికనగర్, కిలేశపురం, మూలపాడు, కేతనకొండ, కొటికలపూడి గ్రామాల్లో వైఎస్సార్‌కు నివాళులర్పించి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. జెడ్పీ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి, వైస్ ఎంపీపీ బాణావత్ నాగబాలమ్మ, నాయకులు వేములకొండ తిరపతిరావు, మేడపాటి నాగిరెడ్డి, పచ్చిగోళ్ల పండు, మిక్కిలి శరభయ్య, రెంటపల్లి నాగరాజు, పోరంకి శ్రీనివాసరాజు, వివిధ విభాగాల నాయకులు గుంజా శ్రీనివాస్, నల్లమోతు దయాకర్, కుంచం జయరాజు, కోలకాని శ్రీనివాస్, ఉయ్యూరు శ్రీనివాస్‌రెడ్డి, కోమటి కోటేశ్వరరావు, ప్రకాశ్, బాలాజీ, నాగమల్లేశ్వరరావు, మేడా రాధ, మహిళా నేతలు ఈశ్వరి, జి.రాణి, సర్పంచి రాజేంద్రప్రసాద్, పఠన్‌నాగులు, రంగస్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రదాత వైఎస్సార్..

నూజివీడు: అధికారంలో ఉంటే ప్రజలకు ఎంత మంచి చేయొచ్చో చేసి చూపించిన గొప్ప నాయకుడు మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి అని మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. పట్టణంలోని చిన్న గాంధీబొమ్మ సెంటర్‌లో వైఎస్సార్ చిత్రపటానికి ప్రతాప్ అప్పారావు నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి, నూజివీడు అభివృద్ధి నియోజకవర్గానికి వైఎస్సార్ చేసిన సేవలను కొనియాడారు. ట్రిపుల్ ఐటీ, కృష్ణా జలాల సరఫరా, ఎమ్మార్ అప్పారావు కాలనీ ఏర్పాటు తదితర అభివృద్ధి అంతా వైఎస్సార్ హయాంలోనే జరిగిందని వివరించారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు శీలం రాము, మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము వెంకటేశ్వరరావు, నాయకులు బసవా వినయ్, పిళ్లా చరణ్, కంచర్ల లవకుమార్, లాం ప్రసాదరావు, షేక్ గబ్బర్, దేవరకొండ మధు, కాలి సుగుణరావు, చేబత్తిన మున్నా, కౌన్సిలర్ మీర్ అంజాద్ ఆలీ, గాదెరెడ్డి రంజిత్‌రెడ్డి, ముల్లంగి జమలయ్య, ఉదయగిరి కృపారావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లగాని నరసింహారావు, జెడ్పీటీసీ పిన్నిబోయిన వీరబాబు, టి.పావన జ్యోతి సుజనాకుమారి, వివిధ విభాగాల నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

- **చాత్రాయి:** చాత్రాయి సెంటర్‌లో సీనియర్ నాయకులు దేశిరెడ్డి రాఘవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పుచ్చకాయల సుబ్బారెడ్డి, ఆ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పరసా చెన్నారావు, నాయకులు గడ్డం లోకేశ్వరెడ్డి, కారంగుల వాసు, రాజేష్ వెంకట్రావు, చింతగుంట్ల వెంకటేశ్వరావు తదితరులు నివాళులర్పించారు. చనుబండ సెంటర్‌లో, కురుమ కాలనీ, సూరంపాలెం దళితవాడలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మోరంపూడి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 600 మందికి పులిహోర పంపిణీ చేశారు. నాయకులు దిరిశాల చినబాబు, వనమా వాసు, వంకిణి వెంకటేశ్వరరావు, విస్సంపల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. పోలవరంలో పార్టీ నూజివీడు నియోజకవర్గ పంచాయతీరాజ్ వింగ్ అధ్యక్షుడు చెలికాని బాబ్జీ, నరసింహారావుపాలెంలో సర్పంచ్ విస్సంపల్లి ప్రశాంతి, ఉప సర్పంచ్ మందపాటి రఘుపతిరెడ్డి తదితరులు నివాళులర్పించారు.

నూజివీడు మండలంలో..

నూజివీడు మండలంలోని తుక్కులూరుతో పాటు గ్రామ గ్రామాన వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి. తుక్కులూరులో వైఎస్సార్ సీపీ నాయకులు పాలడుగు విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. సర్పంచి తొమ్మండ్రు బుజ్జి పాల్గొన్నారు. రేగుంటలో జెడ్పీ వైస్ చైర్మన్ గుడిమళ్ల కృష్ణంరాజు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.

- **పైడూరుపాడు(విజయవాడరూరల్):** పైడూరుపాడు గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి విజయవాడ రూరల్ ఎంపీపీ చెన్ను ప్రసన్న కుమారి నివాళులర్పించారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు వేముల సీతారామయ్య, ఎంపీటీసీ బయ్యారపు కల్పన, మండల పార్టీ అధ్యక్షుడు బయ్యారపు రవికిశోర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కె.తాడేపల్లిలో వైఎస్సార్ నాయకులు నివాళులర్పించారు. పార్టీ గ్రామ కన్వీనర్ కె.రాంబాబు, సర్పంచి ఉయ్యూరు గోపాలరావు, జిల్లా బీసీ కార్యదర్శి పి.శ్రీనివాసరావు, మేళం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



ఊటుకూరులో నాయకులు, అభిమానుల నివాళి

వైఎస్సార్ విగ్రహావిష్కరణ

ఎరుకోపాడు(తిరువూరురూరల్): మండలంలోని ఎరుకోపాడులో మంగళవారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లగట్ల స్వామిదాసు ఆవిష్కరించారు. జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ సుధారాణి, తిరువూరు జెడ్పీటీసీ సభ్యుడు యరమల రామచంద్రారెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి నరెడ్ల వీరారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తాళ్లూరి నవీన్, ఎరుకోపాడు సర్పంచి నల్లమోతు సాంబశివరావు, చింతలపాడు ఎంపీటీసీ కొంగల సొమ్యు, స్థానిక నాయకులు బండి రవికుమార్, గుడిపూడి నారాయణరావు, బండారు పద్మావతి, కుంచం విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ముసునూరులో నివాళులర్పిస్తున్న నాయకులు



మైలవరంలో నివాళులర్పిస్తున్న నాయకులు



కోడూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళి



తుక్కులూరులో నివాళులర్పిస్తున్న నాయకులు



రాయనపాడులో నివాళులర్పిస్తున్న నాయకులు



రమణక్కపేటలో ఎంపీపీ తదితరుల నివాళి



విస్సన్నపేటలో ..

- **తిరువూరు:** వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు నరెడ్ల వీరారెడ్డి మాధవరం, రేపూడి, అట్లప్రగడ, ఎ.కొండూరు గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు. కంభంపాడులో ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి ఆధ్వర్యంలో వైఎస్ వర్ధంతి జరిగింది. మండలంలోని గోపాలపురం, పోలిశెట్టిపాడు, కోడూరు, మారేపల్లి, రామచంద్రాపురం గొల్లమందల, చీమలపాడు, కృష్ణారావుపాలెం తదితర గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. వైస్ ఎంపీపీ శివారెడ్డి, సర్పంచి సీతయ్య, జెడ్పీటీసీ భూక్యా గన్యా, నాయకులు వజ్రాల బ్రహ్మారెడ్డి, గాంధీ, కొప్పుల జమలయ్య, మహేష్, లక్ష్మారెడ్డి, ధర్మానాయక్ పాల్గొన్నారు.



గంపలగూడెం రామ్‌మోహన్ థియేటర్ వద్ద..



ఎ.కొండూరు మండలం అట్లప్రగడలో నివాళి..



కుంటముక్కల గ్రామంలో నాయకుల నివాళి



చాత్రాయిలో నాయకుల నివాళి..



తిరువూరు బైపాస్ రోడ్డు సెంటర్‌లో నివాళి..



ఇబ్రహీంపట్నం శక్తినగర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు



తిరువూరు మండలం రోలుపడిలో నివాళి..



ఆగిరిపల్లిలో నివాళులర్పిస్తున్న నాయకులు



కొండపల్లి శ్రామిక నగర్‌లో అన్నదానాన్ని ప్రారంభిస్తున్న జోగి రమేష్ తదితరులు

13న జాతీయ లోక్ అదాలత్

మైలవరం: జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం మైలవరం కోర్టులో ఈ నెల 13న నిర్వహిస్తామని, మైలవరం కోర్టు పరిధిలో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా న్యాయవాదులు, పోలీసులు సహకరించాలని మైలవరం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం. శైలజ అన్నారు. మంగళవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాజీ పడటానికి అవకాశం ఉన్న సివిల్, క్రిమినల్, మనోవర్తి, బ్యాంక్ చెక్కు కేసులు రాజీ చేసే విధంగా కక్షిదారులను చైతన్యం చేయాలన్నారు. లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కారం చేసుకుంటే డబ్బు, సమయం ఆదా అవుతుందన్నారు. మైలవరం బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్. రమేష్‌బాబు, జి. శ్రీనివాసరావు, సీనియర్ న్యాయవాదులు పీవీ శేషగిరిరావు, ఎస్‌వీకే సత్యనారాయణరావు, బుద్ధవరపు వెంకట్రావు, వీటీ కిశోర్ పాల్గొన్నారు.

'ఆదికర్మ యోగి'పై శిక్షణ

చాత్రాయి: గిరిజన గ్రామాల్లో సాధికారితను సాధించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శ్రీరాములయ్య అన్నారు. మంగళవారం చాత్రాయి వెలుగు కార్యాలయంలో ఆదికర్మ యోగి పథకంపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పలువురు అధికారులు పాల్గొన్నారు.

నూజివీడు: గిరిజన గ్రామాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆదికర్మ యోగి అభియాన్ కార్యక్రమంలో ఉద్యోగులు భాగస్వాములు కావాలని కేఆర్ పురం ఐటీడీఏ పీఓ రాములు నాయక్ పేర్కొన్నారు. నూజివీడులోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని సమావేశ మందిరంలో రెండు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ తరగతుల ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపీడీఓ చెన్నా రాఘవేంద్రనాథ్, ఎంఈఓ జమలయ్య తదితరులు పాల్గొన్నారు.

నూజివీడు నియోజకవర్గాన్ని ఎన్టీఆర్ జిల్లాలో కలపాలి

నూజివీడు: నూజివీడు నియోజకవర్గాన్ని ఎన్టీఆర్ జిల్లాలో కలపాలని నూజివీడు సాధన సమితి జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. జేఏసీ నాయకులు పట్టణంలోని అమర్‌భవన్‌లో మంగళవారం సమావేశం నిర్వహించి పలు అంశాలను చర్చించారు. నూజివీడు సాధన సమితి జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

పుస్తకాల పంపిణీ

నూజివీడు: మద్దాయిగుంట మోడల్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు స్థానిక ఎంపీటీసీ పి.కళావతి ఆర్థిక సాయంతో ఒకటి నుంచి ఐదో తరగతి విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పలకలను మంగళవారం అందజేశారు. హెచ్ఎంలు తొమ్మండ్రు యువరాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

జూపూడి(ఇబ్రహీంపట్నం): ముందు వెళుతున్న లారీ టర్నింగ్ తిరుగుతున్న క్రమంలో వెనుక వైపు నుంచి వచ్చిన కోళ్ల రావాణా లారీ ఢీకొట్టింది. జూపూడి వద్ద జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన ప్రమాదంలో కోళ్ల లోడింగ్, అన్‌లోడింగ్ చేసే యువకులు అజీజ్, ఎండీ రిజ్వాన్‌కు కాళ్లు విరిగాయి. చందన్‌కు స్వల్ప గాయాలయ్యాయి. బాధితులను వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేశారు.